विभाग II अनुभाग
राजभाषा खण्ड
डा. स. ..........
तारीख..........

रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 43-00 *Paise*
మూల్యము : రూ. 43-00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड, १३ |
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రోసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రోసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964

## (1964 లోని 11వ చట్టము)

(12 మే, 1964)

**ప్రభుత్వమునకు రావలసిన బాకీలకు సంబంధించిన ప్రొసీడింగులను కొనసాగించుటకును శాసనమాన్య మొనర్చుటకును మరియు అందుకు సంబంధించిన విషయములకును నిబంధన చేయుటకైన చట్టము**

భారత గణరాజ్యము యొక్క పదునైదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. ఈ చట్టమును పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరు విధముగ ఉన్ననే తప్ప,- నిర్వచనములు

(ఎ) "అసెసీ" అనగా--

(i) అధిక లాభముల పన్ను చట్టము, 1940కి లేక వర్తక లాభముల పన్ను చట్టము, 1947కు సంబంధించినపుడు; ఏ వ్యక్తి నుండి పన్ను లేక ఏదైన ఇతర మొత్తము ఈ చట్టము క్రింద చెల్లింపబడవలసియున్నదో ఆ వ్యక్తి అని అర్థము; 1940 యొక్క 15వ చట్టము. 1947 యొక్క 21వ చట్టము.

(ii) ఎస్టేట్ సుంకము చట్టము, 1953కు సంబంధించినపుడు ఆ చట్టములో నిర్వచింపబడినట్లు జవాబుదారీగల వ్యక్తి అని అర్థము; 1953 యొక్క 34వ చట్టము.

(iii) అనుసూచిలోని ఏదైన ఇతర చట్టమునకు సంబంధించినపుడు ఆ చట్టములో నిర్వచింపబడినట్లు ఒక అసెసీ అని అర్థము.

(బి) అనుసూచిలోని ఏదైన చట్టమునకు సంబంధించి "ప్రభుత్వమునకు రావలసిన బాకీలు" అనగా ఆ చట్టము క్రింద ఒక అసెసీచే ప్రభుత్వమునకు చెల్లింపబడవలసియున్న ఏదేని పన్ను, సుంకము, శిక్ష, జరిమానా, వడ్డీ, వార్షికపు డిపాజిటు లేక ఏదైన ఇతర సొమ్ము అని అర్థము;

(సి) "అనుసూచిలోని చట్టము" అనగా అనుసూచిలో నిర్దిష్టపరచబడిన చట్టము అని అర్థము;

(డి) అనుసూచిలోని ఏదైన చట్టమునకు సంబంధించి "పన్ను ప్రాధికారి" అనగా ఆ చట్టము క్రింద ప్రభుత్వమునకు రావలసిన ఏదైన బాకీ విషయములో అభ్యర్థన నోటీసును అసెసీకి అందజేయుటకు అధీకృతుడైన (అతడు ఏ పేరుతో పిలువబడినను) అధికారి అని అర్థము;

(ఇ) అనుసూచిలోని ఏదైన చట్టమునకు సంబంధించి "పన్ను వసూలు అధికారి" అనగా ఆ చట్టములో నిర్వచింపబడినట్లు పన్ను వసూలు అధికారి అని అర్థము, మరియు అట్టి నిర్వచనమేదియు లేనియెడల ప్రభుత్వమునకు రావలసిన బాకీల బకాయిల వసూలు కొరకు ఆ చట్టము క్రింద ఒక సర్టిఫికెటు జారీ చేయబడిన (అతడు ఏ పేరుతో పిలువబడినను) అధికారి అని అర్థము.

కొన్ని ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత.

3. (1) ప్రభుత్వమునకు రావలసిన ఏదైన బాకీల విషయములో అనుసూచిలోని ఏదైన చట్టము క్రింద ఒక పన్ను ప్రాధికారిచే ఎవరేని అసెస్సీకి ఏదైన అభ్యర్థన నోటీసు అందజేయబడి, అట్టి ప్రభుత్వమునకు రావలసిన బాకీల విషయములో ఏదైన అపీలు దాఖలు చేయబడినయెడల లేక ఏదైన ఇతర ప్రొసీడింగు తీసికొనబడినయెడల, అపుడు---

(ఎ) అట్టి అపీలులో ప్రభుత్వమునకు రావలసిన అట్టి బాకీలు హెచ్చింపబడిన యెడల, పన్ను ప్రాధికారి, అట్టి ప్రభుత్వమునకు రావలసిన బాకీలు ఎంత హెచ్చింపబడినవో అంత మొత్తమునకు మాత్రమే మరొక అభ్యర్థన నోటీసును అసెస్సీకి అందజేయవలెను, మరియు అట్టి అపీలు లేక ప్రొసీడింగు యొక్క పరిష్కారమునకు పూర్వము అతనికి అందజేయబడిన అభ్యర్థన నోటీసు లేక నోటీసులలో చేర్చబడిన ప్రభుత్వమునకు రావలసిన అట్టి బాకీలకు సంబంధించిన ఏదైన ప్రొసీడింగుల, అట్టి పరిష్కారమునకు అవ్యవహితపూర్వము ఏ దశయందుండెనో ఆ దశ నుండి, క్రొత్తగా అభ్యర్థన నోటీసు ఏదియు అందజేయబడకుండానే, కొనసాగించబడవచ్చును.

(బి) ప్రభుత్వమునకు రావలసిన అట్టి బాకీలు అట్టి అపీలు, లేక ప్రొసీడింగులో తగ్గించబడినయెడల,---

(i) పన్ను ప్రాధికారి క్రొత్తగా అభ్యర్థన నోటీసును అసెస్సీకి అందజేయవలసిన అవసరము లేదు;

(ii) పన్ను ప్రాధికారి అట్టి తగ్గింపు గురించి అట్టి అసెస్సీకి, మరియు పన్ను వసూలు అధికారికి, అట్టి మొత్తము వసూలు కొరకు ఒక సర్టిఫికేటు జారీ చేయబడినయెడల ఆ అధికారికి కూడ తెలియజేయవలెను;

(iii) అట్టి అపీలు లేక ప్రొసీడింగు యొక్క పరిష్కారమునకు పూర్వము అసెస్సీకి అందజేయబడిన అభ్యర్థన నోటీసు లేక నోటీసుల ప్రాతిపదికపై ప్రారంభించబడిన ఏదైన ప్రొసీడింగులు, అట్టి పరిష్కారమునకు అవ్యవహితపూర్వము ఏ దశయందుండెనో ఆ దశ నుండి, అట్లు తగ్గించబడిన మొత్తమునకు సంబంధించి కొనసాగించబడవచ్చును;

(సి) (శిక్ష విధింపు లేక వడ్డీ ప్రభారములతో సహా) ప్రభుత్వమునకు రావలసిన అట్టి బాకీలకు సంబంధించిన చర్యలేవియు, అట్టి అపీలు లేక ప్రొసీడింగు యొక్క పరిష్కారమునకు పిమ్మట క్రొత్తగా ఎట్టి అభ్యర్థన నోటీసు అందజేయబడలేదను కారణమున మాత్రమే, లేక ప్రభుత్వమునకు రావలసిన అట్టి బాకీలు అట్టి అపీలు లేక ప్రొసీడింగులో హెచ్చింపబడినవను లేక తగ్గించబడినవను కారణమున మాత్రమే శాసనమాన్యత కోల్పోవు:

అయితే, ఏదైన అంతిమ ఉత్తరువు ఫలితముగా, (వార్షికపు డిపాజిటు మినహా) అట్టి ప్రభుత్వమునకు రావలసిన బాకీలు తగ్గించబడి, వాటి చెల్లింపునందు వ్యతిక్రమము జరిపినందుకు అసెస్సీపై విధించబడిన శిక్ష అట్లు తగ్గించబడిన మొత్తమునకు మించియున్నచో అట్టి మించియున్న మొత్తము వసూలు చేయబడ రాదు, మరియు అది ఇదివరకే వసూలు చేయబడినచో, ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితము చేయబడునట్టి కాలావధిలోను అట్టి రీతిగాను అసెస్సీచే పన్ను ప్రాధికారికి ఒక దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, అది అసెస్సీకి వాపసు చెల్లించబడవలెను:

అంతేకాక, ఏదైన వార్షికపు డిపాజిటు చేయకున్నందున అసెస్సీపై విధించబడిన శిక్ష మొత్తము, అట్టి ఉత్తరువు ఫలితముగా చేయబడవలసిన వార్షికపు డిపాజిటు మొత్తములో సగమునకు మించియున్నచో, అట్టి మించియున్న మొత్తము వసూలు చేయబడరాదు, మరియు అది ఇదివరకే వసూలు చేయబడినచో, ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితము చేయబడునట్టి కాలావధిలోను అట్టి రీతిగాను అసెస్సీచే పన్ను ప్రాధికారికి ఒక దరఖాస్తు పెట్టుకొనబడిన మీదట, అది అసెస్సీకి వాపసు చెల్లించబడవలెను:

అంతేకాక, ప్రభుత్వమునకు రావలసిన ఏదైన బాకీలు అట్టి అపీలు లేక ప్రొసీడింగులో తగ్గించబడి, వాటిని వాపసు పొందుటకు అసెస్సీ హక్కు కలిగియున్నయెడల, అట్టి వాపసు చెల్లింపు ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి చేయబడవలెను.

(2) ఏదేని అనుసూచిలోని చట్టము క్రింది ఏదైన అపీలులో లేక ఇతర ప్రొసీడింగులో చేయబడిన ఉత్తరువు ఫలితముగా ప్రభుత్వమునకు రావలసిన బాకీల మొత్తము మార్చబడని, ఏ సందర్భములోనైనను, క్రొత్తగా అభ్యర్థన నోటీసు ఏదియు అవసరము లేదని, సందేహములను తొలగించుటకై ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది.

(3) ఏదైన న్యాయస్థానము, ట్రిబ్యునలు లేక ఇతర ప్రాధికారి యొక్క తీర్పు, డిక్రీ లేక ఉత్తరువులో ఏమి ఉన్నప్పటికినీ, ఈ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు ప్రభావము కలిగియుండవలెను.

4. కేంద్ర ప్రభుత్వము, ఏదైన పన్ను లేక సుంకము యొక్క విధింపు లేక వసూలుకై నిబంధన చేయు ఏదైన కేంద్ర చట్టము యొక్క పేరును, అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా, అనుసూచిలో చేర్చవచ్చును; మరియు అట్టి అధిసూచన జారీచేయబడిన మీదట, అట్లు చేర్చబడిన చట్టము 2వ పరిచ్ఛేదపు, ఖండము (సి) యొక్క అర్థములో అనుసూచిలో నిర్దిష్టపరచబడిన చట్టముగా భావించబడవలెను. అనుసూచిని సవరించుటకు అధికారము.

5. ఏదైన అనుసూచిలోని చట్టము క్రింద ఎవరేని పన్ను ప్రాధికారిచే అసెస్సీకి అందజేయబడిన ప్రతియొక అభ్యర్థన నోటీసుకు, అట్టి నోటీసు ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వము అందజేయబడియుండినను తరువాత అందజేయబడినను, ఈ చట్టము యొక్క నిబంధనలు వర్తించవలెను మరియు ఎల్లప్పుడు వర్తించి యుండినట్లు భావింపబడవలెను. చట్టము గతకాలపు ప్రభావము కలిగి యుండుట.

చిక్కులు తొలగించు అధికారము.

6. ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటయందు ఏదైన చిక్కు ఏర్పడినచో, ఈ చట్టము యొక్క నిబంధనలకు అసంగతము కాకుండ కేంద్ర ప్రభుత్వము, ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకమని, లేక సముచితమని తమకు తోచునట్టి, నిబంధనలను అధికార రాజపత్రములో ప్రచురించబడిన అధిసూచన ద్వారా చేయవచ్చును.

నియమములు చేయు అధికారము.

7. (1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలయినంత త్వరితముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ కాలావధి, ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకు మించిన వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనమునకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమమును అట్లు చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా ప్రభావరహితమై యుండును. అయినప్పటికిని, ఆ నియమము నందలి ఏదేని అట్టి మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## అనుసూచి

(పరిచ్ఛేదము 2(సి) చూడుడు)

1· భారత రాబడి పన్ను చట్టము, 1922 (1922 యొక్క 11వ చట్టము)

2· అధిక లాభముల పన్ను చట్టము, 1940 (1940 యొక్క 15వ చట్టము)

3· వర్తక లాభముల పన్ను చట్టము, 1947 (1947 యొక్క 21వ చట్టము)

4· ఎస్టేటు సుంకము చట్టము, 1953 (1953 యొక్క 34వ చట్టము)

5· సంపద పన్ను చట్టము, 1957 (1957 యొక్క 27వ చట్టము)

6· వ్యయపు పన్ను చట్టము, 1957 (1957 యొక్క 29వ చట్టము)

7· దానపు పన్ను చట్టము, 1958 (1958 యొక్క 18వ చట్టము)

8· ఆదాయపు పన్ను చట్టము, 1961 (1961 యొక్క 43వ చట్టము)

9· అత్యధిక లాభముల పన్ను చట్టము, 1963 (1963 యొక్క 14వ చట్టము)

10· కంపెనీల (లాభముల) సర్‌టాక్సు చట్టము, 1964 (1964 యొక్క 7వ చట్టము)